ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.08.2024 సమయం: 07.05గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో ఫోన్ లో మాట్లాడి ఉక్రెయిన్‌లోని పరిస్థితులతో సహా ప్రాంతీయ , అంతర్జాతీయ సమస్యలపై చర్చించారు.
2. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 9వ భారత్-బ్రెజిల్ జాయింట్ కమిషన్ సమావేశానికి సహ-అధ్యక్షత వ్యవహరిస్తారు.
3. వైద్య నిపుణుల భద్రత , పని పరిస్థితులపై సిఫార్సులు చేసేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ తొలి సమావేశం ఈరోజు జరగనుంది.
4. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

## PM - US PRESIDENT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో ఫోన్ లో మాట్లాడి ఉక్రెయిన్‌లోని పరిస్థితులతో సహా ప్రాంతీయ , అంతర్జాతీయ సమస్యలపై చర్చించారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన , ప్రజల మధ్య బలమైన సంబంధాలపై ఆధారపడిన భారత్-అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం పట్ల అధ్యక్షుడు జో బిడెన్ కు గల గట్టి నిబద్ధతను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షించారు . ఇరు దేశాల ప్రజలతో పాటు మొత్తం మానవాళికి ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో భారతదేశం- అమెరికా భాగస్వామ్యం

ఉందని అంటూ వారు అనేక అంశాలపై వివరణాత్మక అభిప్రాయాలను పంచుకున్నారు. ఉక్రెయిన్‌లో పరిస్థితిని చర్చిస్తున్న సందర్భంగా, నరేంద్రమోదీ ఇటీవల తన ఉక్రెయిన్ పర్యటన గురించి బైడెన్‌కు వివరించారు. ఉక్రెయిన్ సమస్య పరిష్కారానికి చర్చలు, దౌత్యం నెరపాలని భారతదేశం గట్టిగా విశ్వసిస్తున్నట్లు నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. శాంతి, సుస్థిరత సత్వర సాధనకు మద్దతు తెలిపారు. బంగ్లాదేశ్‌లో పరిస్థితిపై ఇరువురు నేతలు తమ ఆందోళన వ్యక్తం చేశారు.

**NSD**

## INDIA-BRAZIL MEETING

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరా ఈరోజు కొత్త ఢిల్లీలో జరిగే 9వ భారత్-బ్రెజిల్ జాయింట్ కమిషన్ సమావేశానికి సహ-అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. బ్రెజిల్ విదేశాంగ మంత్రి 4 రోజుల అధికారిక పర్యటన కై శనివారం దేశ రాజధాని ఢిల్లీ కి చేరుకున్నారు. భారత, బ్రెజిల్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి వైరా పర్యటన మరింత ఊపునిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. జి20 ట్రోయికా అంటే భారతదేశం, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల సంగమం లో భాగంగా రెండు దేశాలు గత సంవత్సరం భారతదేశం G20 అధ్యక్షతలో సాధించిన కీలకమైన ఫలితాలను ఎలా ముందుకు తీసుకెళ్లా లి అనే అంశంపై ఇరువురు నేతలు చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. 2024 నవంబర్ వరకు బ్రెజిల్ G20 అధ్యక్ష పదవిని నిర్వహిస్తుంది. భారత్, బ్రెజిల్ తో సహా 19 దేశాలతో జీ20 బృందం ఏర్పడింది. భారతదేశం, బ్రెజిల్ భాగస్వామ్య విలువలతో కూడిన బహుముఖ సంబంధాన్ని పంచుకుంటున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. జూలైలో, రియో డి జెనీరోలో జరిగిన G20 అభివృద్ధి మంత్రుల సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని కార్యదర్శి దమ్ము రవి భారతదేశ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. ఈ సమావేశంలో , ఆయన స్వచ్ఛ భారత్ అభియాన్ , జల్ జీవన్ మిషన్ , అమృత్‌తో సహా భారతదేశ ప్రధాన కార్యక్రమాలను ప్రముఖంగా వివరించారు.

**NSD**

## TASK FORCE – MEETING

వైద్య నిపుణుల భద్రత, పని పరిస్థితులపై సిఫార్సులు చేసేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ తొలి సమావేశం ఈరోజు జరగనుంది. ఈ సమావేశం కొత్త ఢిల్లీలో జరుగుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి భారత ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి అధ్యక్షత వహిస్తారు. టాస్క్ ఫోర్స్‌లో కేంద్ర హోం శాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్‌పర్సన్, సర్జన్ వైస్ అడ్మిరల్ R. సరిన్, AIIMS డైరెక్టర్ డాక్టర్ M. శ్రీనివాస్, AIIMS లోని న్యూరాలజీ విభాగంలో మాజీ ప్రొఫెసర్ డాక్టర్ పద్మా శ్రీవాస్తవ సభ్యులుగా ఉన్నారు. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ వైద్య కళాశాల లో డాక్టర్‌పై అత్యాచారం , హత్యకు సంబంధించిన కేసును విచారించిన సుప్రీంకోర్టు వైద్య నిపుణుల భద్రత కోసం జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. మూడు వారాల్లోగా మధ్యంతర నివేదికను , రెండు నెలల్లో తుది నివేదికను సమర్పించాలని టాస్క్ ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

**NSD**

## CONG - J&K LIST

జమ్మూకశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ తొమ్మిది మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. గులాం మహ్మద్ మీర్ డూరు అసెంబ్లీ స్థానం నుండి , షేక్ రియాజ్ దోడా స్థానం నుండి పోటీ చేయనున్నారు. దోడా వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రదీప్ కుమార్ భగత్ బరిలోకి దిగనున్నారు.

**NSD**

## CHHATTISGARH - MAOISTS SURRENDER

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు లొంగిపోయారు. నిన్న జిల్లా పోలీసు సూపరింటెండెంట్, CRPF డిఐజి ముందు వారు లొంగిపోయారు. ఈ మావోయిస్టులపై మొత్తం 29 లక్షల రూపాయల నగదు బహుమతి ఉంది . వీరిలో ముగ్గురు మావోయిస్టులపై ఒక్కొక్కరిపై 8 లక్షలు , ఒక మావోయిస్టుపై 3 లక్షలు , మరో ఇద్దరు మావోయిస్టులపై ఒక్కొక్కరిపై లక్ష రూపాయల చొప్పున రివార్డు ప్రకటించారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం కింద ఒక్కొక్కరికి 25,000 రూపాయల చొప్పున

అందజేసినట్లు పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

**NSD**

## CHAMPAI SOREN – BJP

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి , జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ ఈ నెల 30న రాంచీలో బీజేపీలో చేరనున్నారు. బిజెపి జార్ఖండ్ ఎన్నికల కో-ఇంఛార్జి కూడా అయిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సోషల్ మీడియా పోస్ట్‌లో దీనికి సంబంధించి ఒక ప్రకటన చేశారు. శర్మతో కలిసి నిన్న కొత్త ఢిల్లీలో సోరెన్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను క లుసుకున్నారు. JMM నాయకత్వం తనను అవమానించిందని ఇటీవల, చంపై సోరెన్ ఆరోపించిన సంగతి తెలిసిందే.

**NSD**

## NSDVARANASI JOB FAIR

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో ఈరోజు జాబ్ మేళా ను నిర్వహిస్తారు. ఈ ప్రాంతం లోని యువతకు దేశంలోని ప్రైవేట్ , ప్రభుత్వ రంగంలోనే కాకుండా విదేశాలలో కూడా ఉపాధి పొందే అవకాశాన్ని కల్పి స్తారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వారణాసిలోని ప్రాంతీయ ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. అనేక బహుళజాతి, జాతీయ కంపెనీలు ఇందులో పాల్గొంటాయి. వారణాసి ప్రాంతీయ ఉపాధి కార్యాలయ ఇన్‌చార్జి దీప్ సింగ్ మాట్లాడుతూ ... భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ ద్వారా భారత యువత దేశ విదేశాల్లో ఉద్యోగాలు పొందేందుకు అవకాశం కల్పిస్తు న్నట్లు చెప్పారు. QS Corp Limited, Utkarsh Small Finance Bank, Jankalyan Trust, Goodwill India Management Company, Khetihar Organic Solutions, Giga Corpsol, Kaharwar Educare వంటి కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. ఈ మేళాలో పాల్గొదలిచిన యువత rojgaarsangam.up.gov పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చు.

**NSD**

## ICC WOMEN'S T20

2024 ICC మహిళల T20 ప్రపంచ కప్ పోటీల్లో భారత జట్టు అక్టోబర్ 4న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్ అడి , అక్టోబర్ 6న అదే వేదికపై చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. భారత్ మూడవ మ్యాచ్ ను అక్టోబర్ 9న శ్రీలంకతో ఆడుతుంది. అక్టోబర్ 13న షార్జాలో ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో భారత్ గ్రూప్ దశ పోటీలు పూర్తవుతాయి. మహిళల T20 ప్రపంచ కప్ పోటీలు బంగ్లాదేశ్‌లో జరగాల్సి ఉం డగా, వాటిని కొన్ని వారాల క్రితం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు మార్చ డం జరిగింది. టోర్నమెంట్‌లోని రెండు సెమీఫైనల్స్ దుబాయ్, షార్జాలో అక్టోబర్ 17, 18 తేదీలలో జరుగుతాయి . ఫైనల్ అక్టోబర్ 20 న దుబాయ్‌లో జరుగుతుంది.

NSD

## CENTRE - PUBLIC GRIEVANCE SYSTEM

ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని సమయానుకూలంగా , అర్థవంతంగా మార్చే లక్ష్యంతో కేంద్రం సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. పౌరులకు సాధికారత కల్పించడం , ప్రక్రియను క్రమబద్ధీకరించడం, మరింత స్పష్టత తీసుకురావడం , ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించడం కోసమై ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఈ మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు , పెన్షన్ల మంత్రిత్వ శాఖ పేర్కొంది. పౌరులు తమ ఫిర్యాదులను www.pgportal.govలో నమోదు చేసుకోవచ్చు , ఇది సింగిల్ విండో విధానంగా పనిచేస్తుంది. కేంద్ర మంత్రిత్వ శాఖలు , విభాగాలు ప్రజా ఫిర్యాదుల కోసం నోడల్ అధికారులను నియమించి , ఫిర్యాదులను వెంటనే , న్యాయంగా, సమర్థవంతంగా పరిష్కరిస్తారు.

**NSD**

## MEA - FARAKKA BARRAGE

ఫరక్కా బ్యారేజీ గేట్లను తెరవడం ద్వారా నది దిగువకు నీటిని సహజ మార్గంలో గంగా , పద్మ నదిల్లోకి ప్రవహించేలా చేయడం వర్షాకాలంలో సాధారణంగా జరిగే ప్రక్రియ అని విదేశీ

వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఫరక్కా బ్యారేజీ గేట్లను తెరవడంపై మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ, గంగా నది పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఇన్‌ఫ్లో పెరగడం తో ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు . ప్రోటోకాల్ ప్రకారం, బంగ్లాదేశ్‌లోని సంబంధిత జాయింట్ రివర్ కమిషన్ అధికారులతో క్రమం తప్పకుండా, సమయానుసారంగా సంప్రదిస్తూ తీసుకున్న నిర్ణయమని జైస్వాల్ చెప్పారు.

**NSD**

**SHUKLA MP-I 27.08.2024**

**PM - US PRESIDENT**

Prime Minister Narendra Modi spoke to US president Joe Biden yesterday and discussed regional and global issues, including the situation in Ukraine. Mr. Modi received a telephone call from the US President. The Prime Minister conveyed his appreciation for President Biden's deep commitment towards the India-US Comprehensive Global Strategic Partnership, which is based on shared values of democracy, rule of law and strong people-to-people ties.

Both leaders reviewed the significant progress in bilateral relations and highlighted that India-US partnership is aimed at benefiting the people of both countries as well as the entire humanity. Mr. Modi and President Biden also had a detailed exchange of views on a number of issues.

While discussing the situation in Ukraine, Mr. Modi briefed President Biden on his recent visit to Ukraine. He reiterated India's consistent position in favour of dialogue and diplomacy and expressed full support for early return of peace and stability.

The two leaders expressed their shared concern over the situation in Bangladesh. They emphasised restoration of law and order and ensuring safety and security of the minorities, particularly Hindus, in Bangladesh. They also reiterated their commitment to further strengthen the cooperation in multilateral fora, including the Quad.

**CB/RAHISUDDIEN/**0344

**SHUKLA MP-I 27.08.2024**

**INDIA-BRAZIL MEETING**

External Affairs Minister S Jaishankar and Brazilian Foreign Minister Mauro Vieira will co-chair the 9th India-Brazil Joint Commission Meeting in

New Delhi today. Brazilian Foreign Minister arrived in the national capital on Saturday on a 4-day official visit to India. External Affairs Ministry (MEA) said, Mr Vieira's visit will provide further impetus to the strategic partnership between India and Brazil. The MEA said, Dr Jaishankar and Mr Vieira will speak on how the two nations, as part of the Troika, can take forward key G20 outcomes from India's G20 Presidency last year. Brazil has assumed the presidency of the G20 until November 2024. The G20 Troika during the Brazilian G20 Presidency in 2024 will comprise India, Brazil, and South Africa. Brazil will host the G20 Leaders' Summit in Rio de Janeiro on November 18-19. The G20 is made up of 19 countries including India and Brazil. The MEA said, India and Brazil share a multifaceted relationship rooted in shared values. It said, Brazilian Foreign Minister's visit will provide an opportunity to further strengthen the strategic partnership established in 2006 and explore new avenues of cooperation in bilateral, regional and multilateral arena across diverse sectors.

Earlier in July, the Secretary (Economic Relations) in the Ministry of External Affairs, Dammu Ravi, led India's delegation at the G20 Development Ministers' Meeting in Rio De Janeiro. During the meeting, he highlighted India's flagship programmes, including the Swachh Bharat Abhiyan, Jal Jeevan Mission, and AMRUT and reiterated India's commitment to achieving Sustainable Development Goals (SDGs) related to water and sanitation.

**Various Sources/0458**
**SHUKLA MP-I 27.08.2024**
**TASK FORCE - MEETING**

The first meeting of the National Task Force formed by the Supreme Court to make recommendations for safety, security and working conditions of medical professionals will be held today. Sources said, the meeting will be held in New Delhi. The meeting will be chaired by Cabinet Secretary, Government of India. The members of the task force include Union Home Secretary, Chairperson National Medical Commission, Surgeon Vice Admiral R. Sarin, Director AIIMS Dr. M. Shreenivas and former Professor at the Department of Neurology, AIIMS Dr. Padma Srivastava.

The apex court, while hearing the case regarding the rape and murder of a doctor at the RG Kar Medical College and Hospital, Kolkata had set up the national task force to ensure the safety of medical professionals. Supreme Court had directed the task force to submit its interim report

within three weeks and the final report within two months.
CB/DIPENDRA/0412

**SHUKLA MP-I 27.08.2024**

**CONG - J&K LIST**

Congress has released a list of nine candidates for the ensuing Jammu and Kashmir assembly polls. The party has fielded its leader Ghulam Mohammad Mir from Dooru assembly seat while Sheikh Riaz will contest from Doda seat. Pradeep Kumar Bhagat will be the Congress candidate from Doda West assembly constituency.

CB/Diwaker/0400

**SHUKLA MP-I 27.08.2024**

**CHHATTISGARH - MAOISTS SURRENDER**

In Chhattisgarh, 25 Maoists have surrendered in Bijapur district. They surrendered before the District Superintendent of Police and DIG of CRPF yesterday. A total reward of 29 lakh rupees had been declared on these Maoists. Of these, a reward of 8 lakh rupees each was declared on three Maoists, 3 lakh rupees on one Maoist and 1 lakh rupees each on two other Maoists. The Superintendent of Police said that the surrendered Maoists have been provided an amount of 25,000 rupees each under the rehabilitation policy of the Chhattisgarh government.

**CB/VIKALP SHUKLA/MAIL/0419**

**SHUKLA MP-I 27.08.2024**

**CHAMPAI SOREN - BJP**

Former Jharkhand Chief Minister and senior Jharkhand Mukti Morcha (JMM) leader Champai Soren will join BJP on 30th of this month in Ranchi. An announcement in this regard was made in a social media post by Assam Chief Minister Himanta Biswa Sarma, who is also BJP's Jharkhand election Co-Incharge. Mr Soren along with Mr Sarma met Union Home Minister Amit Shah in New Delhi yesterday. Recently, Champai Soren had accused the JMM leadership of insulting him.

CB/Diwaker/0358

**SHUKLA:: JAIRAJ MP-I**
**27.08.2024**

**VARANASI JOB FAIR**

Varanasi, the parliamentary constituency of Prime Minister Narendra Modi is going to witness a unique job fair today which will give the opportunity to the youth of the region to get the employment not just in the private and government sector in the country but also abroad. The job fair at the Regional Employment Office, Varanasi is being organised with the aim of provide employment to unemployed youth and many multinational and national companies will participate in it. Deep Singh, in-charge of Varanasi Regional Employment Office, said that Skill India International Centre, an undertaking of the Government of India, will provide an opportunity to the youth to get jobs in the country and abroad. Companies like QS Corp Limited, Utkarsh Small Finance Bank, Jankalyan Trust, Goodwill India Management Company of Group, Khetihar Organic Solutions, Giga Corpsol, Kaharwar Educare are taking part in the fair and hundreds of youth have registered on the portal rojgaarsangam.up.gov.in to participate in the job fair. Today this number is likely to increase further. The employment fair in-charge said that to participate in the employment fair it is necessary for the candidates to register on the Rojgar Sangam portal. One can also participate in the employment fair by registering today.

**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0632**

**SHUKLA MP-II 27.08.2024**

**ICC WOMEN'S T20**

India will open their campaign in the ICC Women's T20 World Cup 2024 on October 4 in Dubai against New Zealand and then take on arch-rivals Pakistan at the same venue on October 6. India's third match is scheduled to take place on October 9 against Sri Lanka in Dubai again, and the Women in Blue will finish the group stage with a high-voltage match against defending champions Australia in Sharjah on October 13. The upcoming edition of the Women's T20 World Cup was scheduled to take place in Bangladesh, but it was shifted to the United Arab Emirates a couple of weeks ago. The two semifinals of the tournament will be played in Dubai and Sharjah on October 17 and 18, and the final will take place on October 20 in Dubai.

**BIMAL/NET/0630**

**SHUKLA MP-I 26.08.2024**

**CENTRE - PUBLIC GRIEVANCE SYSTEM**

Centre has issued Comprehensive Guidelines for Handling Public Grievances with an aim to make grievance redressal time-bound, accessible and meaningful. The Ministry of Personnel, Public Grievances and Pensions said, the guidelines for effective redressal of public grievances seek to empower citizens, streamline process, bring greater clarity and focus to redressal of public grievances. The citizens can register their grievances on www.pgportal.gov, which will operate as a single window experience. Central Ministries and Departments have to appoint Nodal Officers for Public Grievances, who will address grievances promptly, fairly and efficiently. They have been asked to set up Dedicated Grievance Cells with sufficient resources having knowledge of schemes and activities. The feedback on disposed grievances shall be sent to the citizen by SMS and email. The Centralised Public Grievance Redress and Monitoring System, CPGRAMS portal has redressed nearly 60 lakh Public Grievances during 2022 to 2024. The Grievance Redressal timelines under the 2022 policy guidelines were 30 days, which have been brought down to 21 days.

**CB/DIPENDRA/0423**

**SHUKLA MP-I 27.08.2024**

**MEA - FARAKKA BARRAGE**

The External Affairs Ministry has said that the opening of Farakka barrage gates allowing flow of water downstream of the river in its natural course into the Ganga and Padma river is normal seasonal development. In a response to media queries regarding opening of gates of Farakka barrage, the Ministry Spokesperson Randhir Jaiswal said, it takes place due to increased inflow from heavy rainfall in the Ganga river basin catchment areas. He said that Farakka is only a barrage and not a dam and whenever water level reaches the pond level, whatever inflow comes that passes. He said, it is merely a structure to divert 40 thousand cusecs of water into the Farakka canal that is carefully done using a system of gates on the main Ganga and Padma river, while the balanced water flows into the main river to Bangladesh. Mr Jaiswal said, as per protocol, it is shared with the concerned Joint River Commission officials in Bangladesh on a regular and timely basis. He said, the Ministry has seen fake videos, rumours and fear mongering to create misunderstanding, which should be firmly countered with facts.

CB/DIPENDRA/0347